

ఖాళీ సీట్లకు ప్రవేశాలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లాలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీ సీట్లకు ప్రవేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా సమన్వయ కర్త గుంపుల గ్రేస్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 25న పరీక్ష రాసిన విద్యార్థులు ఈ నెల 7న పెద్దపాడు గురుకులంలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బాలురకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు బాలురకు కౌన్సెలింగ్ ఉంటుందని చెప్పారు. పరీక్షల్లో వచ్చిన మార్కులు ఆశధారంగా ప్రవేశాలు కల్పిస్తామన్నారు. ఫోన్ నంబర్లు 9701736862, 9000314209 నంబర్లు సప్రదించాలని సూచించారు.

కార్గో ఎయిర్‌పోర్టుకు వ్యతిరేకంగా ప్రతిఘటన తప్పదు

- ఎయిర్‌పోర్టుతో ఉద్దాన ప్రాంతం నాశనం
- ప్రతిపాదనను విరమించుకోవాలి
- ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించకుండా బలవంతంగా కార్గో ఎయిర్‌పోర్టు నిర్మిస్తామంటే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఉంటుందని ఉత్తరాంధ్రా అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ అన్నారు. మండలంలోని ఒంకులూరులో కార్గో ఎయిర్‌పోర్టు వ్యతిరేక కమిటీ అధ్యక్షులు కొమర వాసు అధ్యక్షతన నిర్వహించిన లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఉద్దానం ప్రాంతంలో పండించే జీడి, మామిడి, కొబ్బరి, ఇతర వాణిజ్య పంటలకు మద్దతు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారని, కానీ, ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సిద్ధం పడడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. పోర్టు నిర్మాణంతో భూమిపోయిన బాధితులతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ పర్యావరణంతో కూడిన అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జీడి, కొబ్బరి పంట బోర్డు ఏర్పాటు చేసి అవసరమైన శాస్త్రీయ, సాంకేతిక అవగాహన, పరిజ్ఞానం రైతులకు కల్పించాలన్నారు. మునగ, పనస, మామిడి వంటి పంటలను దళారులు దోపిడీ నుండి కాపాడాలన్నారు. ప్రభుత్వమే ఉద్దాన పంటలన్నీ రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్గో ఎయిర్‌పోర్టు నిర్మిస్తే ఉద్దాన ప్రాంతం



మాట్లాడుతున్న అజశర్మ

నాశనమవుతుందన్నారు. ఎయిర్‌పోర్టు అనే బూటకపు అభివృద్ధి పేరుతో భూములు కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం తప్ప, అభివృద్ధి శూన్యమన్నారు. తీర ప్రాంతాలు పూర్తిస్థాయిలో ఆధారపడిన మత్స్య ఉపాధి కూడా దెబ్బతింటుందన్నారు. ప్రభుత్వం తలపెట్టిన కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణ ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు జోగి అప్పారావు, పొట్ట ధర్మారావు మాట్లాడుతూ సర్వేల పేరిట మరోసారి భూములపైకి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొనారి మోహనరావు, సిపిఐఎంఎల్ నాయకులు వంకల మాధవరావు, పోతనపల్లి కుసుమ, సాలీనా వీరస్వామి, పత్తిరి దానేశ్, గుంటు రామస్వామి, కొనరి మోహన్, మద్దిల రామారావు, తెప్పల అజయ్, చాపర వెంకటరమణ, ఆర్.దిలీప్‌కుమార్, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక జిల్లా నాయకులు పాలవలస ధర్మారావు, గోరకల బాలకృష్ణ, కోనేరు రమేష్, పోతనపల్లి కామేశ్వర, చీకటి ధనంజయరావు, జుత్తు భూపతి, మర్ల సంతోష్, బత్తిని లక్ష్మణరావు, గుంటు వల్లభారావు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యం

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

వెనుకబడిన కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంగా పి-4 కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, అందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎంఎస్ఎంఇ, ఎన్నారై, సెర్ప్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్ సమీక్ష శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన 20 శాతం కుటుంబాలను ఆదుకోడానికి, పునరుద్ధరించడానికి, శక్తీకరించడానికి పి-4 కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. పి-4 కార్యక్రమం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు ధనవంతులు, శ్రేయోభిలాషులను చేరదీసి, ఆ కుటుంబాలకు నేరుగా మార్గనిర్దేశనం, ఆర్థిక సహాయం, ఉద్యోగ అవకాశాలను కల్పించడమే లక్ష్యమని వివరించారు. అందుకు తగినవిధంగా నియోజకవర్గం వారీగా విజన్ ప్లాన్ అమలు చేస్తామని స్పష్టం చేశారు.

వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ అభివృద్ధి చెందిన కుటుంబాలు పేద కుటుంబాలను తాము స్వయంగా దత్తత తీసుకుని మార్గనిర్దేశనం చేయడాన్ని ప్రోత్సహించాలన్నారు. తాత్కాలిక దాతృత్వాన్ని కాకుండా, దీర్ఘకాలిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. నాన్ రెసిడెన్షియల్ ఇండియన్స్, నాన్ రెసిడెన్షియల్ విలేజర్స్‌ను గుర్తించి వారి ద్వారా సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకోవాలని



సమీక్షిస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి శ్రీనివాస్

కోరారు. తద్వారా ఆరోగ్యవంతమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ తక్కువ ఆదాయ కుటుంబాలను గుర్తించేందుకు గ్రామ, వార్డు సచివాలయాల డేటాను ఆధారంగా చేసుకొని పి-4 సర్వే చేశామన్నారు. జిల్లాలో 10 శాతం అత్యధిక ధనవంతులను గుర్తించి ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో ఆయా ఎమ్మెల్యేల అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీలను ఇన్‌ఛార్జి అధ్యక్షతన కమిటీ ఆమోదించింది. ఆయా కమిటీల కార్యాలయాలను నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేయాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఎమ్మెల్యేలు కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి పలు సలహాలు సూచనలు అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

10న టీచర్, పేరెంట్స్ సమావేశం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ఈ నెల 10న నిర్వహించనున్న మెగా టీచర్ పేరెంట్ సమావేశాన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ, జూనియర్ కళాశాలల్లోను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సమావేశం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో శనివారం జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, విజన్ డెవలప్‌మెంట్ అధికారులు మెగా టీచర్ పేరెంట్ సమావేశ ఏర్పాట్లలో సహకరించాలని తెలిపారు. ఆ రోజు విద్యార్థులందరికీ యూనిఫారాలు, కిట్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు వేగవంతం చేయాలన్నారు. విద్యార్థులంతా యూనిఫారాలు ఉండేటట్లు చూడాలని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరిన మేరకు మొక్కలను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల కేంద్రంలో మొక్కలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను ఆహ్వానించాలని ఆదేశించారు. తల్లికి వందనంపై ఆయన అడిగి వివరాలు తెలుసుకున్నారు. మండల, జిల్లాస్థాయి షైనింగ్ స్టార్స్ పాఠశాలలో ఉంటే వారితో మాట్లాడించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ జిల్లాలో 2638 ప్రభుత్వ,389 ప్రైవేటు పాఠశాలల ఉన్నాయని, జూనియర్ కళాశాలల్లో 94 ప్రభుత్వ, 71 ప్రైవేటు ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి అందిన ఆదేశాలలో సూచనలన్నీ పాటిస్తూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని



మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, డిఎఫ్ఒ వెంకటేష్, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వరరావు, టెక్కలి ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పద్మావతి, అప్పారావు, జెడ్‌పి సిఇఒ ఎల్ఎన్ వి.శ్రీధర్‌రాజా, డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్, డిఎస్‌పి ఎల్.శేషాద్రి, ఉద్యానవనశాఖ ఎడి ప్రసాదరావు, ఆర్ఐఒ పి.దుర్గారావు, ఐసిడిఎస్ పీడీ శాంతిశ్రీ, ఎఒ సూర్యనారాయణ, డిఇఒ కార్యాలయం ఎడి, ససమగ్ర శిక్షా అభియాన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంత తతంగం అవసరమా?

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కిశోర్‌కుమార్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పాఠశాలల్లో ఈనెల 10న నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో విట్నస్ అధికారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులే నియమించుకుని వారితో వీడియోలు తీయించి అప్‌లోడ్ చేయాలని సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిశోర్‌కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లండ బాబూరావు, బమ్మిడి శ్రీరామ్మూర్తిలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి విద్యాభివృద్ధిపై, మౌలిక సదుపాయాలపై మాట్లా డుకోవడానికి 17 రకాల కమిటీలు, ఫొటోలను అప్‌లోడ్‌లు, విట్నస్ అధికారులు ఇంత తతంగం అవసరమా? అని ప్రశ్నించారు. పిటిఎం కార్యక్రమాన్ని డాక్యుమెంట్ కార్యక్రమంగా మార్చడం సరికాదన్నారు. విద్యాభివృద్ధి గురించి చర్చించే కార్యక్రమంగా దీనిని మార్చాలని పేర్కొన్నారు. బోధనకు మాత్రమే ఉపాధ్యాయులను పరిమితం చేస్తామని చెప్పిన పాఠశాల విద్యాశాఖ దానికి భిన్నంగా బోధనేతర కార్యక్రమాలకు వినియోగిస్తుందని వారు విమర్శించారు. పాఠశాల ప్రారంభమై నెల రోజుల లోపే యోగా పేరుతో వారం రోజులు, పిటిఎం పేరుతో మరో వారం రోజులు బోధన సమయాన్ని వృథా చేస్తున్నారని విమర్శించారు. బోధనేతర కార్యక్రమాల పేరుతో ఒత్తిడికి గురి చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు పాఠశాల సమయంలో బోధనకు మాత్రమే వినియోగించుకునేటట్లు చూడాలన్నారు. ఇదే వైఖరితో ప్రభుత్వం ముందుకు వెళ్తే... భవిష్యత్‌లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

2,780 కేసులు రాజీ

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

ప్రజాశక్తి- శ్రీకాకుళం లీగల్

జాతీయ లోక్ అదాలత్‌లో 2,780 కేసులు రాజీ అయ్యాయని, దీంట్లో సివిల్ కేసులు 150లో రూ.4,08,40,857, క్రిమినల్ కేసులు రూ.2582 17256773 ప్రీ లిటిగేషన్ కేసులు 48 రూ.1460416తో రాజీ అయ్యాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం నిర్వహించారు. 37/2022 కేసుల్లో ఇరువురు భార్యాభర్తలు కలుసుకోవడంలో న్యాయమూర్తులు ఆనందం వ్యక్తం చేశారు. కక్షిదారులకు ఆహారం, నీరు సదుపాయాన్ని జి.ఇందిరాప్రసాద్, గేదెల వాసుదేవరావు సౌజన్యంతో కక్షిదారులకు అందజేశారు. ఈ అదాలత్‌లో ఒకటో అదనపు జడ్జి పి.భాస్కరరావు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీధర్, కార్యదర్శి కె.హరిబాబు, జమ్రత్ బేగం, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జెస్, చైర్మన్ ప్లాపుస్ జి.సువర్ణరాజు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా



సిఎన్‌జిని ప్రారంభిస్తున్న మంత్రి అచ్చన్నాయుడు

సిఎన్‌జి ప్రారంభం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

సిఎన్‌జి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నగరంలోని 80 అడుగుల రహదారిలో గల పౌర సరఫరాల సంస్థ సిఎన్‌జి పెట్రోల్ బంకులో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ సిఎన్‌జి వల్ల కాలుష్యం ఉండదని చెప్పారు. దీనివల్ల పొల్యూషన్ ఉండదని చెప్పారు. కిలో రూ.91 ఉంటుందన్నారు. వాహనాలకు ఫిల్ చేసే ముందు జాగ్రత్తలు పాటించాలన్నారు. బంకు వద్ద 450 కేజీల నిల్వ ఉంటుందని వివరించారు. టెక్కలి వద్ద సిఎన్‌జి బంకు ఏర్పాటు చేయాలని ఇండియన్ ఆయిల్ కంపెనీ యాజమాన్యానికి మంత్రి ఆదేశించారు. టెక్కలిలో ఏర్పాటుకు ఇప్పటికే అనుమతులు తీసుకున్నట్లు ఆర్‌డిఒ కృష్ణమూర్తి చెప్పారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీరాజ్‌కుమార్, రీజనల్ హెడ్‌డి సుధాకరరావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ వేణుగోపాల్, ఇండియన్ ఆయిల్ కంపెన్ సిబ్బంది పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న విప్ అశోక్

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రభుత్వ విప్ అశోక్

ప్రజాశక్తి- సోంపేట

నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం నూతన భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.1.25 కోట్లతో ఈ భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో అగ్నిమాపక కేంద్ర భవనం శిథిల స్థితికి చేరుకుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జీ దాసరి రాజు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎ.మోహనరావు, సహాయ అధికారి కె.శ్రీనుబాబు, జిల్లా సూపరిండెంటెంట్ కృష్ణప్రసాద్, సోంపేట, పలాస, టెక్కలి అగ్నిమాపక అధికారులు ఆర్.సూర్యారావు, సోమేశ్వరరావు, సూర్యారావు, టిడిపి నాయకులు ఎస్.చంద్రమోహన్, ఎం.కుమార్, చిత్రాడ శ్రీను, మద్దిల నాగేశ్వరరావు, రేళ్ల శ్రీను, బీన ఆనంద్ పాల్గొన్నారు.

జోష్ లేని 'తొలి అడుగు'

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

టిడిపి ప్రారంభించిన 'సుపరిపాలనలో తొలి అడుగు'కు తమ్ముళ్లలో పెద్దగా జోష్ కనిపించడం లేదు. ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ అధిష్టానం చెప్పింది కనుక చేస్తున్నారు తప్ప చాలాచోట్ల దీనిని నేతలు, కార్యకర్తలు భారంగానే భావిస్తున్నారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, ఇతర సమీక్షలపై ఎమ్మెల్యేలు, నేతలు చూపే ఉత్సాహం తొలి అడుగులో కనిపించడం లేదనే చర్చ నడుస్తోంది. ప్రజల్లో ఉన్న వ్యతిరేకత కూడా వారిని అడుగులు పడనీయడం లేదు. అన్ని పథకాలు ఇచ్చేశాం, అంతా బాగుంది, ప్రజలు సంతృప్తిగానే ఉన్నారని కూటమి నేతలు ప్రచారం చేసుకుంటున్నా ప్రజల మోములో ఆ సంతోషం కనిపించడం లేదు. ఇందుకు కారణాలూ లేకపోలేదు. తల్లికి వందనం పథకానికి అనేక ఆంక్షలు విధించి కోతలు పెట్టింది. వివిధ రకాల కారణాలు చూపి వేలాది మందిని తిరస్కరించింది. ఇంట్లో ఉద్యోగం చేసే వారు లేకున్నా ఉన్నట్లు, ఆదాయపు పన్ను కడుతున్నట్లు చూపి వారికి డబ్బులు నిరాకరించింది. అధిక విస్తీర్ణంలో భూమి ఉన్నట్లు, అధికంగా కరెంట్ వాడుతున్నారనే కారణాలు చూపి జాబితాలో నుంచి తీసేశారు. తొలి అడుగు పేరుతో టిడిపి నేతలు ఇంటింటికీ తిరుగుతుంటే వాళ్లంతా సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. రూ.పది వేలు వేతనం పొందుతున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, అంగన్‌వాడీ, ఆశా తదితర చిరుద్యోగుల కుటుంబాలకు చెందిన తల్లులను అనర్హులుగా పేర్కొంది. కరెంట్ వినియోగం 300 యూనిట్లు దాటితే అటువంటి కుటుంబాలకూ సాయం నిరాకరించింది. ఐదు ఎకరాలు పల్లం, పదెకరాలు మెట్టు భూమి ఉన్నా వారినీ అనర్హుల జాబితాలో చేర్చింది. నాలుగు చక్రాల వాహనాలు, ఆదాయపు పన్ను చెల్లించే కుటుంబాలకూ పథకం వర్తింప చేయలేదు. తమ చుట్టూ ఉన్న కుటుంబాలకు డబ్బులు వచ్చి తమకు రాలేదనే ఆవేదన ఆయా తరగతుల్లో ఉంది. వారంతా ప్రభుత్వంపై అసహనంతో రగిలిపోతున్నారు. అన్నదాత సుఖీభవ పథకం పరిస్థితి అలానే ఉంది. ఇదిగో అదిగో డబ్బులు ఇస్తామంటూ ఊరింపే మిగిలింది. దీంతో మహిళలు, రైతులు వంటి ప్రధాన సెక్షనల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.

టిడిపి కూటమి ప్రభుత్వం వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని యువత ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రాష్ట్రంలో లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీలు ఉన్నా వైసిపి ప్రభుత్వం భర్తీ చేయలేదని, తాము అధికారంలో వస్తే ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన కూటమి నేతల మాటలను నిరుద్యోగులు నమ్మారు. ఉద్యోగ ప్రకటనలేవీ రాకపోవడంతో వారంత నిరాశ నిస్పృహాల్లో ఉన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు భృతి ఇస్తామన్న మాటనూ అటకెక్కించారు. ఏటా జనవరిలో జాబ్ కేలండర్ వేస్తామని విద్యాశాఖా మంత్రి లోకేష్ ఇచ్చిన వాగ్దానం ఊసూ లేదు. ప్రభుత్వంపై నిరుద్యోగుల్లో తీవ్ర వ్యతిరేక భావన నెలకొంది. ఇలా చెప్పుకుంటూ వెళ్తే అన్ని తరగతుల్లోనూ అసంతృప్తి, అసహనం గూడుకట్టుకుని ఉంది. ఈ నేపథ్యంలోనే 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో ఎమ్మెల్యేలు ప్రతి ఇంటినీ సందర్శించాలని టిడిపి అధిష్టానం చెప్పుండటంతో అన్యమనస్కంగానే గ్రామాల్లో తిరుగుతున్నారు. గ్రామాలు, వార్డులను చుట్టుముట్టేలా కార్యకర్తలకు బాధ్యతలను అప్పగించింది. గతంలో వాలంటీర్లు చేసే పనినే ప్రస్తుతం తమ్ముళ్లతో ప్రభుత్వం చేయిస్తోంది. అంతా నేరుగా ఇళ్లకు వెళ్లేలా యాప్‌లో వివరాలను నమోదు చేయాలని సూచించింది. దీంతో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వివిధ రకాల సంక్షేమ పథకాలు, ప్రభుత్వంపై సంతృప్తిగా ఉన్నారా? లేదా? అని అడిగి అందులో నమోదు చేస్తున్నారు. ప్రభుత్వంపై అసంతృప్తి ఉన్నా అధికారంలో ఉన్న వాళ్లతో తమకు లేనిపోని ఇబ్బందులు ఎందుకని అధిక శాతం మంది బాగానే ఉందనే ఆప్షన్‌నే రాసేయాలని చెప్తున్నారు. ఇంటిని సందర్శించిన నేతలు, కార్యకర్తలు చివరిలో షెల్ఫీ తీసుకుని ఓ పనైపోయిందన్న ఫీలింగ్‌తో వెనుదిరుగుతున్నారు.

'మనకు ఇక వైకుంఠపాళీ వద్దని, ఒకసారి దిగడం, ఒక సారి పైకి వెళ్లడం బాగో లేదని గతంలో బాబు చెప్పిన మాటలే ఇటీవల వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నోటా వచ్చాయి. సుపరిపాలనలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్న మంత్రి ఇటీవల ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల హామీల అమలులో చిత్తశుద్ధి, వారి ఆకాంక్షలకనుగుణంగా పాలన సాగిస్తే ఏ ప్రభుత్వాన్నైనా ప్రజలు ఆదరిస్తారు. అలా కాకుండా ఏరుదాటే వరకు ఏటి మల్లన్న... తర్వాత బోడి మల్లన్న అన్నట్లుగా వ్యవహరిస్తే మాత్రం తిరస్కరణకు గురికాక తప్పదు. ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం అదే చేస్తోంది. అధికారంలోకి వచ్చేందుకు ఇష్టానుసారంగా హామీలు ఇచ్చి అమలు దగ్గరకొచ్చే సరికి రాష్ట్రం అప్పుల్లో ఉందంటూ సాకులు చెప్తుండటాన్ని ప్రజలు అంగీకరించలేకపోతున్నారు. ఒకట్రెండు సంక్షేమ పథకాలు అమలు చేసి అన్నీ చేసేశామని ప్రభుత్వం చెప్పినా వాస్తవాలేమిటో జనం గుర్తిస్తున్నారు. బాబు విధానాలు, పాలన గతానికి భిన్నంగా ఏమీ లేదని ప్రజలు అనుకుంటున్న పరిస్థితి నెలకొంది. సంక్షేమం విషయం అలా ఉంటే జిల్లాలో ఈ ఏడాది కాలంలో ఏమైనా అభివృద్ధి చేశారా? అంటే అదీ లేదు. వంశధార, ఆఫ్‌షోర్ వంటి ప్రధాన ప్రాజెక్టులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. గతంలో మాదిరిగానే అమరావతి, పోలవరం మాటలనే చంద్రబాబు నిత్యం జపిస్తున్నారు. జిల్లాల అభివృద్ధిని విస్మరిస్తున్నారు. పారిశ్రామిక సంస్థలు, కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటున్న ప్రభుత్వం వెనుకబడిన జిల్లాగా ఉన్న శ్రీకాకుళంలో ఒక్కటైనా ఏర్పాటు చేద్దామన్న ధ్యాస కనబరచడం లేదు. జిల్లాను అభివృద్ధి చేయకపోగా ప్రజలు వ్యతిరేకిస్తున్న ప్రాజెక్టులు, పోర్టులను బలవంతంగా రుద్దాలని ప్రయత్నిస్తోంది. సరుకు రవాణా, కొంత మంది బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌లు వచ్చేందుకు వీలుగా మందస ప్రాంతంలో కార్గో ఎయిర్ పోర్టు నిర్మిస్తూ అదే అభివృద్ధిగా ప్రభుత్వం, టిడిపి నేతలు ప్రజలకు నమ్మబలుకుతున్నారు. ప్రజలు వ్యతిరేకిస్తున్నా బలవంతంగానైనా భూములు తీసుకోవాలని ప్రభుత్వం యత్నిస్తోంది. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ప్రమాదకర కొవ్వాడ అణు విద్యుత్కేంద్రం ఏర్పాటు విషయంలోనూ ఇలానే దుందుడుకుగా వ్యవహరించింది. ప్రజలు, రైతులు వ్యతిరేకిస్తున్నా బలవంతంగా భూమిని సేకరించింది. భావనపాడు పోర్టు విషయంలోనూ ప్రభుత్వం అదే వైఖరి కనబరిచింది. రైతులకు తెలియకుండా భూసేకరణ నోటిఫికేషన్ వేసి వారి ఆగ్రహానికి గురైంది. వంశధార నిర్వాసితులకు పునరావాసం, పరిహారం ఇవ్వకుండా పోలీసుల సాయంతో బలవంతంగా గ్రామాల నుంచి గెంటేసి కర్కశంగా వ్యవహరించింది. ఇలా అన్ని చోట్ల ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న టిడిపి 2019లో ఘోర ఓటమిని చవిచూసింది. ప్రస్తుతం బాబు అనుసరిస్తున్న విధానాలు చూసే అందుకు భిన్నంగా ఏమీ లేవు. ఈ నేపథ్యంలో వైకుంఠ పాళీ వద్దనుకుంటున్న కూటమి నేతలు మళ్లీ సర్పాల నోట పడేలా కనిపిస్తున్నారు.



సమ్మె పోస్టర్లను ప్రదర్శిస్తున్న సిఐటియు నాయకులు

సమ్మెను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- పొందూరు

కార్మిక హక్కులు కాలరాసే లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు జూలై 9న అఖిలభారత సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ అమ్మన్నాయుడు పిలుపునిచ్చారు. శనివారం పొందూరులో సమ్మె సన్నాహక సిఐటియు మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9న సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అశేష త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారీ ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందన్నారు. అంగన్వాడీ, ఆశ తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ పేడాడ అప్పల నాయుడు, ఎస్.రమణమ్మ, డి.లక్ష్మి, మన్నె మణికుమారి, దుంగ లక్ష్మీ రత్నం, అవనాపు రామలక్ష్మి, అనురాధ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

రైతు సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శనివారం సరుబుజ్జిలి జంక్షన్‌లో కొత్తకోట సహకార సంఘం ఆధ్వర్యంలో సుమారు రూ.40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గిడ్డంగి గోదామును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారని అన్నారు. సహకార రంగంలో నిర్మించిన ఈ గోదామును ఎవరైనా వ్యాపార, ఇతర అవసరాలకు కావాల్సిన వారికి అద్దె ప్రాప్తికి ఇవ్వబడునన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, రాష్ట్ర ఎపిటిసి చైర్మన్ వజ్జ బాబురావు, జెడ్‌పిటిసి సురవరపు నాగేశ్వరరావు, టిడిపి నాయకులు అంబల్ల రాంబాబు, కిల్లి సిద్దార్థ, పల్లి సురేష్, నందివాడ గోవిందరావు, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావు, తర్లాడ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



పైనాపిల్‌ను కొనుగోలు చేస్తున్న వెలుగు అధికారులు

పైనాపిల్ కొనుగోలు

ప్రజాశక్తి- కొత్తూరు

పైనాపిల్ మార్కెటింగ్ వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యాన అడ్డంగిలో గిరిజనులు పండిస్తున్న పైనాపిల్ పంటను శనివారం కొనుగోలు చేశారు. అన్ని ప్రాంతాల్లో ఒకేసారి పైనాపిల్ పంట దిగుబడి రావడం, వర్షాలు కురుస్తుండడంతో గిరిజనులు పంటలను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడ్డారు. ఈ తరుణంలో ఆదివాసీ రైతు ప్రగతి ఎఫ్‌పిఒ సహకారంతో పైనాపిల్ కొనుగోలు చేసి రాయిపూర్ బిలై ప్రాంతాలకు పంపించారు. కార్యక్రమంలో వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ సవర ఆనందరావు, ఎఫ్‌పిఒ అధ్యక్షుడు సవర శరనాగేశ్వరరావు, కోశాధికారి సవర గణేష్, సవర నారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమణమూర్తి

పేదరికం లేని సమాజమే లక్ష్యం

ప్రజాశక్తి- నరసన్నపేట

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు విజన్ 2047 కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. స్థానిక ఆర్అండ్‌బి గెస్టుహౌస్ లో నియోజవర్గ స్థాయి అధికారులతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ క్రమంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, టిడిపి నాయకులు ధర్మాన తేజ్‌కుమార్, డాక్టర్ మెండ పద్మావతి, జామి వెంకటరావు పాల్గొన్నారు.

వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రమేష్‌కుమార్



రమేష్ కుమార్

ఆమదాలవలస: పట్టణానికి చెందిన వైసిపి నాయకుడు బొడ్డేపల్లి రమేష్ కుమార్‌కు వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించినట్లు శనివారం వైసిపి పార్టీ అధిష్టానం ప్రకటించింది. 2013 నుంచి వైసిపిలో చురుకైన పాత్ర పోషిస్తూ కొనసాగుతూ వస్తున్నారు. మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి రమేష్ కుమార్ పార్టీ పటిష్టతకు చేసిన సేవలను గుర్తించి ఈ పదవిని కట్టబెట్టినట్లు పార్టీ నాయకులు తెలిపారు. రమేష్ కుమార్‌కు పదవి వరించడంపై మాజీ కౌన్సిలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఆరోగ్యకరమైన చికెన్‌ను అందించాలి

పలాస: పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య కరమైన చికెన్ అందించాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు మాంసం దుకాణాల యజమానులను కోరారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం మాంసం దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి షాపు యజమానులు ట్రేడ్ లైసెన్స్‌ను తీసుకొవాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ ద్వారా దుకాణానికి సెక్యూరిటీ ఉంటుందన్నారు. బ్యాంకర్స్‌తో సంయుక్తంగా సమావేశం నిర్వహించి షాపుల అభివృద్ధికి రుణాల మంజూరుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని షాపులకు వచ్చే ప్రజారోగ్యాన్ని కాపాడే ఉద్దేశంలో భాగంగా ఊరికి దూరంగా చికెన్ వేస్ట్ పారవేయాలన్నారు. సిబ్బందికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ రామారావు

ఇన్ని పురుగులా?

ఎండిఎం కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై విమర్శలు

ప్రజాశక్తి- కవిటి

పాఠశాలల్లో విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి పంపిస్తున్న బియ్యంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. గత కొద్దిరోజులుగా మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్న విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి తెలుసున్న ప్రజాశక్తి మూడు రోజుల క్రితం స్థానిక తహశీల్దార్‌కు సమాచారం అందించింది. వెంటనే ఆయన సంబంధిత పాఠశాలకు వెళ్లి తనిఖీలు నిర్వహించి పురుగుల బియ్యం మార్పించి కొత్త బియ్యం తెచ్చే ఏర్పాటు చేశారు. అయితే ఈ సమస్య ఒక్క ఆ పాఠశాలదే కాదని, మండలంలో మెజారిటీ పాఠశాలలకు పురుగుల బియ్యం సరఫరా అవుతున్నట్టు తెలిసింది. దీంతో శుక్రవారం మండలంలోని కొన్ని పాఠశాలలు సందర్శి స్తే అక్కడ పురు గుల బియ్యం వండ లేక వంట సిబ్బంది ఇబ్బంది పడు తున్నా రు. కొంతమంది బియ్యంలో పురుగులు ఏరి వండే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు తమకూ ఈ సమస్య ఉందంటూ మండలంలోని మరికొన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శుక్రవారం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అందులో భాగంగానే తహశీల్దార్ మురళీమోహన్, ఎంఇఒ ధనుంజయ మజ్జి శుక్రవారం కొన్ని పాఠశాలలు సందర్శించి పురుగుల బియ్యం వాడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. అయితే అందులో కూడా పురుగులు ఉండడం విశేషం. అంతేకాకుండా ఇటీవల మార్చిన బియ్యంలో కూడా పురుగులు



బియ్యంలో ఉన్న పురుగులు

వస్తున్నట్టు విద్యార్థుల తల్లిదండ్రు లు ఆరోపిస్తున్నారు. అటు వంట సిబ్బంది ఇటు పాఠశాల సిబ్బంది ఈ విషయాన్ని దాచిపెట్టే ప్రయత్నంలో ఇటు మింగలేక అటు కక్కలేక సతమతమవుతున్నారు. ఇక భోజనంలో పురుగులు వస్తున్న విషయాన్ని విద్యార్థుల ద్వారా తెలుసు కున్న తల్లిదండ్రులు శుక్రవారం మండల కేంద్రంలోని పాఠశాలకు చేరుకుని ఆరా తీశారు. మీ ఇంట్లో ఐతే ఇలాంటి అన్నం మీ పిల్లలకు పెడతారా? అంటూ ఉపాధ్యా యులు, వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అభం - శుభం తెలియని చిన్నారులకు పురుగుల బియ్యం సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందిస్తే విద్యార్థులకు నాణ్యమైన బియ్యం సరఫరా జరిగేందుకు అవకాశం ఉంటుందని విద్యార్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు. మొత్తంగా మండ లంలో పాఠశాలకు సరఫరా చేసిన బియ్యం లో గుత్తేదారు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.

వెంటనే మార్చేస్తున్నాం

కొత్తగా పిపిఇ బ్యాగుల ద్వారా బియ్యంలో పురుగులు ఏర్పడే సమస్య వస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది. ఎక్కడ సమస్య వచ్చిందో వాటిని వెంటనే మార్చేశాం. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి నాణ్యమైన సన్న బియ్యం అందించేందుకు పూర్తిగా ప్రయత్నిస్తున్నాం. ఎక్కడెక్కడ బియ్యంలో పురుగులు వస్తున్నాయో వాటిని వెంటనే తెప్పించి వారికి నాణ్యత కలిగిన బియ్యం అందిస్తున్నాం. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని చర్యలు పక్కాగా తీసుకుంటున్నాం.

- టి.వేణుగోపాల్, డిఎంసిఎస్, శ్రీకాకుళం



ఇఇకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు, సిబ్బంది

ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇగా కవిత

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇగా ఎస్.కవిత శనివారం బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. డిఇలు సుదర్శన్, ఝాన్సీలతో కూడిన సిబ్బంది, అధికారులు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు తాగునీటి సరఫరా లక్ష్యంగా పనిచేయ నున్నట్లు తెలిపారు. అనంతరం సిబ్బందితో సమీక్షించారు.

ఆప్కో వస్త్రాలపై 30 శాతం రాయితీ

శ్రీకాకుళం సిటీ: ఆప్కో వస్త్రాలపై ఆషాడం సందర్భంగా 30 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ అనుపమా దాస్ ప్రకటనలో తెలిపారు. ఎంపిక చేసిన వస్త్రాలపై 50 నుంచి 70 శాతం వరకు తగ్గింపు వర్తిస్తు ందన్నారు. దేశం మొత్తం మీద ఉన్న అన్ని ఆప్కో దుకాణాల్లో ఈ రాయతీ వర్తిస్తుందన్నారు. వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ట్రెజరీ విశ్రాంత ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక



తవిటన్న, భీష్మాచార్యులు

శ్రీకాకుళం సిటీ: జిల్లా ట్రెజరీ కార్యాలయంలో శనివారం ట్రెజరీ విభాగంలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ మండలాల ట్రెజరీ శాఖల నుంచి ఉద్యోగ విరమణ పొందిన సభ్యులు పాల్గొన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంకడాల తవిటన్న, ఉపాధ్యక్షులుగా భీష్మాచార్యులు, కార్యదర్శిగా రామకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా కోటేశ్వరరావు, కోశాధికారిగా ఆర్ఎస్ పట్నాయక్ ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా జిల్లా చీఫ్ ట్రెజరీ ఆఫీసర్ రామచంద్రయ్య, డిప్యూటీ ట్రెజరీ ఆఫీసర్ వెంకటరావు హాజరయ్యారు.

బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలి

శ్రీకాకుళం సిటీ: షెడ్యూల్ తరగతులకు చెందిన పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు, ఇంటర్మీడియట్ మొదటి ఏడాది చేరిన తరువాత బ్యాంకు, పోస్టు ఆఫీసుల్లో ఖాతాలు తెరవాలని కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుడ్కర్ ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డుతో ఎన్‌పిసిఎల్ లింకు చేయించాలని సూచించారు. నేరుగా విద్యార్థుల ఖాతాల్లో తల్లికి వందనం పథకం డబ్బులు పడతాయని చెప్పారు.

నేడు రేబిస్ వ్యాధి నిరోధక టీకాల పంపిణీ

టెక్కలి రూరల్ : టెక్కలి పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యాన ఆదివారం టెక్కలి చిన్నబజార్‌లో ఉన్న పశు వైద్య శాలలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఉచిత రేబీస్ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకటరమణ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. మానవాళి, జంతువుల ఆరోగ్య కరమైన జీవనానికి వ్యాధులను నివారించు దామన్నారు.

పశు దాణా సిద్ధం

వజ్రపుకొత్తూరు: పాడి పశువులకు దాణా పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని వజ్రపుకొత్తూరు పశువైద్యాధికారి డాక్టర్ మెట్ట పాపారావు తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. మండలానికి మొదట విడతలో 143 బస్తాల దాణా వచ్చిందని తెలిపారు. దశలవారీగా దాణా వస్తుందని, దాణా అవసరమైన పాడి రైతులు తమ పేర్లను ఆయా సచివాలయాల్లో నమోదు చేసుకోవాలన్నారు.

'లోతుగెడ్డ' పరామర్శ

కొత్తూరు: మండలంలోని మెట్టూరుకు చెందిన ఉప సర్పంచ్ మొజ్జాడ చక్రపాణి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎ.గోవిందరావు తల్లి చిట్టెమ్మలు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈయనతో టిడిపి నాయ కులు లోతుగెడ్డ లక్ష్మీనారాయణ నాయుడు, సంజీవరావు, బోర శ్రీరాములు, వెంకటకృష్ణ, టి.వెంకటరావు ఉన్నారు.

కార్యకర్తలే టిడిపి రథసారథులు

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

దేశంలోనే ప్రాంతీయ పార్టీల్లో అత్యధిక సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ టిడిపి అని, కార్యకర్తలే రథ సారథులని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు ఆధ్వర్యంలో టిడిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తల కృషి, పట్టుదలతోనే టిడిపి అధికారంలోకి వచ్చిందన్నారు. తొందరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్త ఇప్పటి నుండే కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, టిడిపి నాయకులు పల్లి సురేష్, కిల్లి సిద్ధార్థ, నందివాడ గోవిందరావు, రాజారావు, నూక కోటేశ్వరరావు, దవల సింహాచలం, ఎండ రామారావు, కొమనాపల్లి రవికుమార్, ఇల్లాకుల ప్రభాకర్, మాజీ ఎంపిపి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్



చెత్త సేకరణ తీరును పరిశీలిస్తున్న ఎంపిడిఒ వసంతకుమార్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

పలాస : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ వసంత కుమార్ అన్నారు. మండలంలోని అల్లుకోల పంచాయతీలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు రోగాలు బారిన పడకుండా ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలన్నారు. వీధులు, మురుగు కాలువలు, వీధుల్లో పేరుకుపోయిన చెత్తా చెదారంను తొలగించి పారిశుధ్యం మెరుగుపరచాలని సూచించారు. చెత్త సంపద కేంద్రాలను సక్రమంగా నిర్వహించడం ద్వారా పంచాయతీలకు ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నారు. తడి చెత్తతో వర్మీకంపోస్టు తయారు చేసి వ్యవసాయానికి వినియోగిస్తామని చెప్పారు. ఆయనతో పాటు డిప్యూటీ ఎంపిడిఒ మెట్ట వైకుంఠరావు, సర్పంచ్ దువ్వాడ వామాక్షి, దువ్వాడ రవి కుమార్, సచివాలయం ఉద్యోగులు ఉన్నారు.

రవాణాశాఖ కమిషనర్ దృష్టికి వాహనాల ఫిట్‌నెస్ సమస్య

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం



శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

నియోజకవర్గ వాహనాలకు సుమారు 145 కిలో మీటర్లు దూరంలోని ఎచ్చెర్ల వద్ద ఫిట్‌నెస్‌కు పడే ఇబ్బందులను రవాణాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లానని సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇచ్ఛాపురం పట్టణంలో గతంలో వెహికిల్ ఫిటినెస్ టెస్టింగ్ అండ్ సర్టిఫికేషన్ సౌలభ్యం అందుబాటులో ఉండేదన్నారు. గత కొన్ని నెలల క్రితం సదరు సెంటర్‌ను ఎచ్చెర్ల కేంద్రానికి తరలించారని తెలిపారు. దీంతో ఈ ప్రాంతం నుంచి వేలాది వాహనాలు టెస్టింగ్‌కు రాను, పోను 300 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు. వాహన యజమానులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి, సాధారణ ఆటో నడుపుకునే వ్యక్తికి ఒక నెలలో సంపాదించే ఆదాయంలో పోతుందన్నారు. ఆటో 50-60 కిలో మీటర్ల దూరానికి మించి ప్రయాణానికి నిబంధనలు ఒప్పుకోవన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇచ్ఛాపురంలో ఏర్పాటు చేయాలని కోరారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ఉపాధ్యాయులుగా వృత్తి బోధనలో విద్యార్థులకు చెరగని ముద్రవేసిన మీ సేవలే మీకు తగిన గుర్తింపు తీసుకొస్తాయని ప్రధానోపాధ్యాయులు టి. హేమారావు అన్నారు. నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల నిర్వహించిన బదిలీల్లో వేర్వేరు పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులు కేశవరావు, చంద్రశేఖర్, ప్రసాద్, సూర్యనారాయణ, మోహనరావు, సురేష్, రమణమ్మ, సీతారామ మూర్తి, శ్రీదేవి, సంతోష్‌లను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతిలో నిరంతరం శ్రమిస్తూ మీ సేవలు అపూర్వం అనితరసాధ్యమని తెలిపారు. కార్యక్రమం సర్పంచ్ డి.మధుకేశ్వరరావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బి.లక్ష్మీపతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

బూర్జ: మండలంలోని లక్కుపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు జీవి రాజేశ్వరరావు, యు.ఉషారాణిలను శనివారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. బూర్జ ఎంపిపి కె.దీప ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు పనిచేసిన సమయంలో విద్యార్థులకు మంచి నడవడికతో పాటు క్రమశిక్షణను, ఉత్తమవిద్యను అందించారని కొనియాడారు. ఉపాధ్యాయులకు బదిలీలు తప్పనిసరన్నారు. పాఠశాల హెచ్ఎం జల్లు కాశీ విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామకృష్ణ, పాఠశాల చైర్మన్ ఎం. గోవిందరావుతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



బూర్జ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపిపి దీప తదితరులు



మాట్లాడుతున్న బాబూరావు

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం

ప్రజాశక్తి- సోంపేట

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబూరావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం యుటిఎఫ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ఉపాధ్యాయులు మరింత బలోపేతం చేయాలన్నారు. పిల్లలకు శాస్త్రీయ అవగాహనతో కూడిన విద్యను అందించాలన్నారు. తల్లిదండ్రులు ఆర్థికభారం లేని ప్రభుత్వ విద్యను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు కూర్మారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యకు దూరమవుతున్న బాల, బాలికలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తెలియజేశారు. మండల ప్రధాన కార్యదర్శి జి.దొరబాబు మాట్లాడుతూ ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. తల్లిదండ్రులను మరింత గౌరవించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండలశాఖ బాధ్యులు హేమచంద్రరావు, కాళిదాసు, రవికుమార్, కుమారస్వామి, ప్రకాశరావు, రమేష్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో సమన్యాయం



ఇచ్ఛాపురం : పత్రాలు అందజేస్తున్న జడ్జి పరేష్ కుమార్

ప్రజాశక్తి- పొందూరు

లోక్ అదాలతోలో పరస్పర అంగీకారంతో కేసులను రాజీ చేసుకోవడం ద్వారా ఇరువర్గాలకు సమన్యాయం లభిస్తుందని జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న అన్నారు. పొందూరు జ్యుడిషియల్ ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. లోక్ అదాలత్ ద్వారా మొత్తం 303 కేసులను పరిష్కరించగా ఇందులో ఎస్‌టిసి కేసులు 194, క్రిమినల్ కేసులు 99, సివిల్ కేసులు 6, చెక్‌బౌన్స్ 4 కేసులు ఉన్నాయి. లోక్ అదాలత్ మెంబర్ సంతోష్‌కుమార్, న్యాయవాదులు కిరణ్ కుమార్, రాము, బ్రహ్మాజీ, రామ్మోహన రావు, సన్యాసప్పుడు, ప్రసాద్, పొందూరు, జి.సిగడాం పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఇచ్ఛాపురం: స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌ను మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి పి.పరేష్ కుమార్ నిర్వహించారు. లోక్ అదాలత్ ద్వారా 139 కేసులు పరిష్కారం అయ్యాయని, ఇందులో రాజీపడదగ్గ కేసులు 27, విడాకుల కేసు 1 ఎస్‌టిసి కేసులు 101, ఎక్సైజ్ కేసులు 6, సివిల్ కేసులు 4 పరిష్కారమ య్యాయని జడ్జి తెలిపారు. కార్యక్రమంలో సిఐ ఎం.చిన్నమ నాయుడు, ఎస్ఐలు ముకుంధరావు, శ్రీనువాసరావు, న్యాయ వాదులు యు.భారతిదివ్య, నాగరాజుపాత్రో, రమణయ్య రెడ్డి, రాంబాబు, రంగారావు, వేణు, కామేష్ పాల్గొన్నారు.

పలాస: పలాస సివిల్ కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 102 కేసులు పరిష్కారం అయ్యాయని సివిల్ కోర్టు జడ్జి మాధురి తెలిపారు. లోక్ అదాలత్‌లో 98 క్రిమినల్ కేసులు, 4 సివిల్ కేసులు, నేరం అంగీకరించిన కేసులు 146 అడ్మిషన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రూ.10 వేలు చొప్పున, పబ్లిక్‌గా మందు తాగినందుకు రూ. వెయ్యి అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఫయాడ్ అహ్మద్, వైస్ ప్రెసిడెంట్ బికెఆర్ పట్నాయక్, జాయింట్ సెక్రటరీ జిఎంఎస్ అనిల్ రాజు, లోక్ అదాలత్ మెంబెర్ జి ప్రభాకర్, రవి, చందశేఖర్, రాజారత్నం నాయుడు, తాండ్ర మురళి, పిండి వెంకటరావు, రమేష్, కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పొందూరు : లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి జ్యోత్స్న

సోంపేట : స్థానిక కోర్టుల సముదాయం వద్ద శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరవ అదనపు జిల్లా జడ్జి, సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాసరావు ఆధ్వర్యాన రెండు బెంచ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. అనంతరం కోర్టుకు హాజరైన కక్షిదారులు, న్యాయవాదులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మధ్యవర్తిత్వం వల్ల కలిగే ఉపయోగాలను గురించి వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఎస్.శైలేంద్ర, న్యాయవాదులు ఎస్.ఎస్. విజయ్‌కుమార్, జోగారావు, పోలీసులు పాల్గొన్నారు.

పశువుల లారీ పట్టివేత

ప్రజాశక్తి- రణస్థలం

ఒడిశా రాష్ట్రం నుంచి అలమండ సంతకు పశువులను తరలిస్తున్న వ్యాన్‌ను పోలీసులు శనివారం పట్టుకున్నారు. డ్రైవర్‌ని అరెస్టు చేసి, వ్యాన్‌ని సీజ్ చేశారు. పశువులను గోశాలకు అప్పగించారు. జె.ఆర్.పురం సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.చిరంజీవి తెలిపిన వివరాల మేరకు... ఒడిశా రాష్ట్రం నుంచి అలమండ సంతకు వ్యానులో ఏడు గేదెలు, ఎనిమిది పోతులు తీసుకుని వెళ్తుండగా పైడిభీమవరం పోలీసు అవుట్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా గుర్తించినట్లు పేర్కొన్నారు. పశువుల అక్రమ రవాణాపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



పరామర్శిస్తున్న వెంకటరమణ

చక్రపాణి అంత్యక్రియలు

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని మెట్టురు ఉప సర్పంచ్ మొజ్జాడ చక్రపాణి గురువారం రాత్రి అనారోగ్యంతో శ్రీకాకుళం రాగోలు జెమ్స్‌లో మృతి చెందారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చి శనివారం అశ్రునయనాలతో భారీ జన సందోహం మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి గోవిందరావు, సిపిఎం నాయకులు గంగారావు సింహాచలం, సిర్ల ప్రసాద్, 'ప్రజాశక్తి' జిల్లా బాధ్యులు సోమశేఖర్, గ్రంథాలయ మాజీ చైర్మన్ తోట నందకుమార్, రమేష్, టిడిపి నాయకులు గోగుల వం ప్రసాదరావు, పి.లక్ష్మణరావు, వైసిపి మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, చింతాడ సూర్యనారాయణ, బి.శ్రీను, సర్పంచ్‌లు సాధుబాబు, నాసా బాలకృష్ణ పాల్గొన్నారు.

వెంకటరమణ పరామర్శ

టిడిపి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు కలమట వెంకటరమణ శనివారం చక్రపాణి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ఆర్‌టిసి ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి- పలాస

ఆర్‌టిసిలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.డి.కుమార్, కణితి దశరథరావు డిమాండ్ చేశారు. ఆర్‌టిసి డిపో వద్ద శనివారం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లోని డిఎ బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. 2019 సర్క్యులర్ అమలుపర్చాలన్నారు. డబల్ డ్యూటీ చేసే సిబ్బందికి డిఎ పెంచాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రికల్ బస్సులు ఆర్‌టిసి సొంతంగా నడపాలి అన్నారు. కార్యక్రమంలో జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

టిసిల పేరుతో అక్రమ వసూళ్లు

నరసన్నపేట : ప్రైవేట్ కాలేజీలు అకడమిక్‌లు పేరుతో విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరం పూర్తయిన విద్యార్థులకు టిసిలు, ఇతర ఖర్చుల నిమిత్తం సుమారుగా రూ.పది వేలుకు కట్టాల్సిందే అంటూ అక్రమంగా వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు విలేకరులతో మాట్లాడారు. నరసన్నపేట కేంద్రంలోని ప్రైవేటు కళాశాలలు విద్యార్థుల టిసిలు అడిగినప్పుడు డబ్బులు కట్టాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. విద్యా సంవత్సరం అయిపోయిన విద్యార్థుల టిసిలు ఇచ్చే విషయంలో ఎటువంటి నగదు రుసుములు వసూలు చేయరాదని ఉన్నత విద్యశాఖ అధికారులు చెబుతున్నా... యాజమాన్యం పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ పోర్టల్ ప్రారంభం

ఇచ్ఛాపురం: మండలంలో అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ పోర్టల్‌ను ప్రారంభించామని తహశీల్దార్ వెంకటరావు, ఎఒ అజయ్‌కుమార్ అన్నారు. రెవెన్యూ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోర్టల్ ద్వారా అర్హులైన రైతులు తమ సమస్యలకు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. పోర్టల్‌లో నమోదు చేసుకునే రైతులు తప్పనిసరిగా 1బి అడంగల్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, జిఎస్‌డబ్ల్యు సర్వే నంబరు నమోదు చేయాలన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి- శ్రీకాకుళం

శక్తి యాప్ ఫోన్‌లో ఉంటే సురక్షితంగా ఉన్నట్టే అనిశక్తి బృంద సిబ్బంది అన్నారు. శ్రీకాకుళం ఆర్‌టిసి బస్టాండ్ వద్ద విద్యార్థినులకు శక్తి యాప్‌పై శనివారం అవగాహన కల్పించారు. విద్యార్థినుల ఫోన్లలో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేయించారు. మహిళలకు, బాలికలకు శక్తి యాప్ వల్ల ఎంతో భద్రత, రక్షణ కలుగుతుందని తెలియాపరు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు తెలిపి విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళ చట్టాలు, సైబర్ నేరాలపై తెలియజేశారు.

గొడౌన్ ఇన్‌ఛార్జి సస్పెన్షన్

టెక్కలి రూరల్ : టెక్కలి సివిల్ సప్లయి నిత్యావసర గొడౌన్ ఇన్‌ఛార్జి నానిబాబును అధికారులు సస్పెండ్ చేశారు. ఒకటన చేయాల్సిన నిత్యావసర సరుకులను రేషన్ షాపులకు చేర్చడంలో జాప్యం, నిర్లక్ష్యం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆయన స్థానంలో తహశీల్దార్ కార్యాలయం డిటి అనిల్‌పాత్రకు తాత్కాలిక బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సివిల్ సప్లయి కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం సమస్యలకు దారితీసిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

విస్తృత తనిఖీలు

సోంపేట : మండలంలోని బెంకిలిలో శనివారం నిర్వహించిన పోలీసుల తనిఖీలో సరైన పత్రాలు లేని నాలుగు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ లవరాజు తెలిపారు. ఇటీవల పలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి తనిఖీలు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

కోటబొమ్మాళి: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట శనివారం మండలంలోని చిన్నబమ్మిడిలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఏడాది పొడవునా ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. ఇంకా ఏం అవసర రాలున్నా యని ఆరా తీశారు. అవి కూడా చేస్తామ ంటూ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బోయిన గోవింద రాజులు, రమేష్, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, పూజారి శైలజ, రోణంకి లీలామోహన్ పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మండలంలోని కొసమాల, మెళియాపుట్టి నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మాజీ ఎంపిపి సలాన మోహనరావు, టిడిపి మండల అధ్యక్షులు నంబాల వెంకటరావు, బొచ్చు ప్రసాదరావు, రాజశేఖర్‌రెడ్డి, బసవ పరమే శ్వర్‌రెడ్డి, ఎస్.సుబ్బారావు, ఎస్. వెంకట రావు, ధర్మారావు, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: మండలంలోని పురు షోత్తపురంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి నాయ కులు సాలిన ఢిల్లీ, గాలి పాపారావు, లీలా రాణి, కళ్ల దిలీప్‌కుమార్, కృష్ణయ్య పాల్గొన్నారు.



కోటబొమ్మాళి : మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం రూరల్: మండలం కిష్టప్పపేట, సింగుపురం పంచాయతీ పరిధిలోని మామిడివలస, మునసబుపేటలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గొండు శంకర్ పర్యటించారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, తొలి ఏడాది సాధించిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో సింగుపురం సర్పంచ్ గుండ ఆదిత్య నాయుడు, ఉపసర్పంచ్ కుంచాల ఆదినారాయణ, నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌ఛార్జిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: రణస్థలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొని పోస్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రణస్థలం టిడిపి మండల అధ్యక్షులు లంక శ్యామ్, టిడిపి సీనియర్ నాయకులు పిసిని జగన్నాథం నాయుడు, ఉమ్మడి జిల్లాల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు పిన్నింటి భానోజీనాయుడు, ఎస్‌సి సెల్ కార్యదర్శి ముక్కు ఆదినారాయణ, నాయకులు లంక ప్రభాకర్, కొవ్వాడ పోలీసు, దుంగా వెంకట రావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సిఐ విజయకుమార్

మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం

టెక్కలి రూరల్: విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలైతే జీవితాలు నాశనమవుతాయని టెక్కలి సిఐ ఎంబిటి విజయకుమార్ తెలిపారు. సోషల్ వెల్ఫేర్ వసతిగృహంలో మాదక ద్రవ రవాణాపై శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిసలై అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. సరదాగా మొదలయ్యే ఈ అలవాటు చివరకి బానిసగా మార్చుతుందని అన్నారు. డ్రగ్స్ కోసం నేరాలు చేసేందుకు కూడా బాధితులు వెనుకాడరన్నారు. పోటీ ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఏడి జగన్మోహనరావు

నందిగాంలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి- నందిగాం

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ప్రతి రైతు వినియోగం చేసుకోవాలని టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహనరావు అన్నారు. నందిగాం వన్ రైతు సేవా కేంద్రం పరిధిలో శనివారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎకరాకు రూ.160 చెల్లిస్తే రూ.40 వేలు బీమాను పొందవచ్చునని ఆయన అన్నారు. పొటాష్ ఎకరాకు 30 కేజీల వినియోగించడం వల్ల దిగుబడి పెరగడంతోపాటు గింజ నాణ్యత మంచి దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. కలుపు నివారణ ఎరువులు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఒ ప్రి.శ్రీకాంత్ వర్మ, వ్యవసాయ విస్తరణాధికారి ప్రగడ వాసవి, విఎఎలు ఎం.హారతి, డి.అరవింద్ పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని పార్వతీశంపేట సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి కృష్ణాపురం ఫీడర్ పరిధిలో ఉన్న సబ్‌స్టేషన్ వద్ద ఉన్న 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరొక చోటుకి మార్చుట, విద్యుత్ మరమ్మతులు కారణంగా 7న సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఒక్క పార్వతీశం పేటకు మాత్రమే విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలియజేశారు. విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు.

నరసన్నపేట : ఈ నెల 7న 33/11 కెవి ఉర్లాం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని, 11 కెవి చోడవరం ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎఇ శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త లైన్లు వేసేందుకు వేస్తున్న నేపథ్యంలో నడగాం నుంచి సుందరాపురం వరకు, నడగాం నుంచి చోడవరం వరకు, నందిగాం నుంచి వెంకటాపురం వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని అన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

సాయికుమార్ పరామర్శ

ప్రజాశక్తి- రణస్థలం

మండలంలోని మహంతిపాలెంలో వైసిపి కార్యకర్త కోరాడ అప్పలనాయుడు ఇటీవలే మరణించడంతో వారి కుటుంబ సభ్యులను వైసిపి నాయకులు పిన్నింటి సాయికుమార్ శనివారం పరామర్శించారు. ఈయనతో జెడ్‌పిటిసి టొంపల సీతారాం, జెసిఎస్ కన్వీనర్ చిల్ల వెంకట రెడ్డి, ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు మహంతి చినరాము నాయుడు, పిన్నింటి లక్ష్మునాయుడు, గొర్లె రామారావు, గొంప రామకృష్ణ, కోరాడ రామకృష్ణ, సత్యం, తవుడు తదితరులు పాల్గొన్నారు.

గోకర్ణపల్లిలో తాగునీరు కలుషితం

ప్రజాశక్తి- పొందూరు

మండలంలోని గోకర్ణపల్లిలో తాగునీరు కలుషితం కావడంపై గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో ఈనెల 2న స్థానిక వైద్య సిబ్బంది తాగునీటి నాణ్యతా పరీక్షలను నిర్వహించగా రెండురోజుల తరువాత వచ్చిన ఫలితాల్లో నీరు స్వల్పంగా కలుషితమైనట్లు వైద్యాధికారి నవీన్ తెలిపారు. వెంటనే ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ ఎం.వి.కె.నాయుడుకు సమాచారం ఇవ్వడంతో ఆ తాగునీరు వినియోగించరాదని, ఒకవేళ వినియోగిస్తే వేడిచేసి వినియో గించాలని సూచించారు. గ్రామస్తులు తాగునీరు పట్టుకునే ప్రదేశాలతో పాటు పైపులైన్ పరిసరాలు, కాలువల్లో సెక్రటరీ పి.నర్సునాయుడు క్లోరినేషన్ చేశారు. గ్రామానికి తాడివలస పంచాయతీ గండ్రేడు వద్ద గల నాగావళి నది నుంచి డైరెక్ట్ పంపింగ్ పైపులైన్ ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నారు. గ్రామంలో గల జిల్ఎస్ఆర్‌కు సరఫరా అయ్యే తాగునీరు కలుషితం కాలేదని, ఈ డైరెక్ట్ పంపింగ్‌కు వచ్చిన నీరుమాత్రమే స్వల్పంగా కలుషితమైందని ఫలితాల్లో గుర్తించామని జెఇ పేర్కొన్నారు. గ్రామంలో పలుచోట్ల తాగునీటి పైపులైన్ ట్యాప్‌లకు రబ్బరు గొట్టాలను గ్రామస్తులు తగిలించడంతో ఆ గొట్టాలకు నాచు పట్టిందని, దానివలన నీరు కలుషితమై ఉండవచ్చన్నారు. ట్యాప్‌లకు తగిలించిన రబ్బరు గొట్టాలను తీసివేయాలన్నారు. మరలా తాగునీటి నాణ్యతను పరిశీలించేందుకు నీటి నమూనాలను పరీక్షకు పంపించామని, వాటి ఫలితాలు రెండు రోజుల్లో రానున్నట్లు జెఇ తెలిపారు.



మహిళలకు సూచనలు చేస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్, వైద్యాధికారులు



ఆర్థికసాయం అందిస్తున్న సభ్యులు

చిన్నారి కోసం...

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని తిప్పనపుట్టుగకు చెందిన మజ్జి పురుషోత్తం, శాంతి దంపతుల పసిబిడ్డ హైడ్రో సేఫలిస్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న విషయం స్థానికంగా చలనం కలిగిస్తోంది. పత్రికల్లో వచ్చిన కథనాల ద్వారా విషయం తెలిసిన కుసుంపురానికి చెందిన మాతృమూర్తి యువజన సేవా సంఘం సభ్యులు మానవత్వాన్ని చాటుతూ శనివారం బాలుడి ఇంటికి చేరుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.7 వేలు నగదు సహాయంగా అందజేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు సురేష్, చలపతి, ఆశిష్, మోహన్ పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

విద్యుత్ భారాలు మోపడం సరికాదు

నరసన్నపేట : ప్రజలపైన ఎటువంటి భారాలు వేయమని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారాన్ని మోపిందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్ అన్నారు. నరసన్నపేట మండల కేంద్రంలో శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలపై విద్యుత్ భారాలను మోపడం సరికాదన్నారు. స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్.మధుసూదనరావు, భాస్కరరావు, ఎన్.వెంకటరమణ, సిహెచ్.లవుడు, చిన్నబాబు, కర్ణవీరుడు, రాజు, రాములమ్మ, అమరనాథ్, ఎర్రయ్య, గోవిందరావు పాల్గొన్నారు.

పలాస : విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారాన్ని మోపిందని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్, సిపిఐ జిల్లా సహజ కార్యదర్శి లండ వెంకటరావులు అన్నారు. కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు సుందరరావు, హరి, సాయి పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

రైలు ప్రమాద బాధితునికి ఆర్థికసాయం

వజ్రపుకొత్తూరు: మండలంలోని పూడిజగన్నాథపురానికి చెందిన దుమ్ము ఏకాంబరం ఇటీవల రైలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక హ్యాండ్స్ టుగెదర్ ట్రస్టు సభ్యులు స్పందించి శనివారం బాధితుడు ఏకాంబరానికి రూ.25,700 ఆర్థికసాయం అందించారు. ఇంతకుముందు ఈ ట్రస్టు ద్వారా రూ.1.50 లక్షలు సహాయం చేసినట్లు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు ఆదినారాయణ, గణపతి, సింహాచలం, మోహన్, దుర్యోధన, హరికృష్ణ, కూర్మారావు పాల్గొన్నారు.

రైల్వేగూడ్స్ షెడ్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

శ్రీకాకుళం రోడ్‌లో ఉన్న రైల్వేగూడ్స్ షెడ్ హరిశ్చంద్రపురానికి తరలిపోతుందని చేస్తున్న అసత్య ప్రచారాలను వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్ మానుకోవాలని టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్ అన్నారు. శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గూడ్స్‌షెడ్ తరలి వెళ్లిపోతుందని ఫేక్ ప్రచారం చేస్తూ కూలీలు, ప్రజల్లో అయోమయం సృష్టించడం తగదన్నారు. చింతాడ రవికుమార్ ఏ సమాచారంతో ఇటువంటి తప్పుడు ప్రకటన చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. జిల్లా అభివృద్ధిలో ఎంపీ రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే కూన రవికుమార్ తనదైన ముద్ర వేయడంతో వైసిపి నాయకుడు రవికుమార్ సహించ లేక ఇటువంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ బొనెల అప్పారావు, మాజీ కౌన్సిలర్ ఇంజరాపు విశ్వనాథం, నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడు నాగళ్ల మురళీధర్, తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు బి.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్



డిగ్రీ కళాశాలలో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు

డిగ్రీ కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్

పొందూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల పరిసరాల్లో పిచ్చిమొక్కలను, చెత్త చెదారాలను తొలగించి శుభ్రపరిచారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.సిహెచ్ మధు సూదనరావు, వైస్ ప్రిన్సిపాల్ వాసు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ దామోదర రవి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ తప్పనిసరి

కవిటి: భారతీయ విద్యా కేంద్రం వారి ఆర్ష విజ్ఞాన భారతి పాఠశాలలో శనివారం నిర్వహించిన హోమియోపతి వైద్యాధికారి బి.జ్ఞాననందం వర్షాకాలంలో విద్యార్థులు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై విలువైన సూచనలు చేశారు. వర్షాకాలం ఇన్‌ఫెక్షన్లకు కారణమవుతుందని పేర్కొంటూ, ప్రతి విద్యార్థీ రోజూ యోగాభ్యాసం చేయాలన్నారు. మంచి అలవాట్లతో జీవనశైలి మెరుగుపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ బల్లెడ కృష్ణారావు, ఆరంగి రాజు, బల్లెడ యజ్ఞానందం, ప్రధానాచార్య ఎం.అనిల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.